# ప్రజాశక్తి

సోమవారం 24 నవంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉక్కు పరిరక్షణ దీక్షకు మద్దతు తెలుపుతున్న తులసి చందు, చిత్రంలో అయోధ్యరామ్, ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ తదితరులు

## ఐక్య ఉద్యమాలతోనే ఉక్కు పరిరక్షణ

ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ తులసి చందు

## రైవాడ జలాశయంలో పడవ బోల్తా

◆ ఒకరు మృతి, ఇద్దరు గల్లంతు ◆ కొనసాగుతున్న గాలింపు చర్యలు

**ప్రజాశక్తి - దేవరాపల్లి, అనంతగిరి విలేకరులు**

రైవాడ జలాశయంలో ఆదివారం నాటు పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. ఇద్దరు గల్లంతయ్యారు. పోలీసుల కథనం మేరకు.. అక్రమంగా కలప రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాచర్‌గా నెలరోజుల క్రితం నియమితుడైన గాలి అప్పలరాజు ఒక యువకుడిని వెంటబెట్టుకొని జలాశయంలో పడవపై సంబంధిత ప్రదేశానికి వెళ్లాడు. అక్కడ కలపను స్వాధీనం చేసుకొని దేవరాపల్లి అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లి అధికారులకు అప్పగించాడు. తిరుగు ప్రయాణంలో మళ్లీ రైవాడ జలాశయంలో పడవపై ఇంకో ఇద్దరు యువకులతో కలిసి ప్రయాణం ప్రారంభించాడు. ఆ నలుగురు పడవలో రైవాడ గేటు నుంచి అనంతగిరి మండలం జీనబాడు రేవు వైపు ప్రయాణమయ్యారు. తీరానికి సుమారు 150 మీటర్ల దూరంలో ఉండగా ఆ పడవలోకి నీరు చేరడంతో ఒక్కసారిగా బోల్తా పడింది. నలుగురు యువకులు మునిగిపోయారు. వారిలో జాలాడ ప్రసాద్ పెద్దగా కేకలు వేయడంతో ఒడ్డున పశువులు మేపుతున్న అతని తండ్రి, బంధువులు నీటిలోకి దూకి రక్షించారు. ఈ ప్రమాదంలో జి.జీవన్ (28) మృతదేహాన్ని ఇప్పటి వరకూ వెలికితీశారు. అప్పలరాజు, అతనితో ఉన్న దబురి రమేష్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక దళాలకు సమాచారం అందించారు. ప్రమాదం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరగడంతో కేసును సంబంధిత స్టేషన్‌కు బదిలీ చేశారు.

రోధిస్తున్న కుటుంబీకులు, ఇన్‌సెట్‌లో జీవన్ (ఫైల్‌ఫొటో)

**జీనబాడులో విషాదఛాయలు**

నాటు పడవ బోల్తా పడిన ఘటనలో మృతిచెందిన జీవన్‌తో పాటు గల్లంతైన ఇద్దరు యువకులు అనంతగిరి మండలం జీనబాడు గ్రామానికి చెందినవారే కావడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికందిన పిల్లలను కోల్పోయాం అంటూ వారి కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.

## డాక్టర్ కెఎస్.ప్రకాశరావు మృతి

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** నగరంలోని రైల్వే న్యూ కాలనీలో ప్రముఖ వైద్యునిగా గుర్తింపు పొందిన కెఎస్.ప్రకాశరావు (80) కన్నుమూశారు. పేదల వైద్యునిగా ఆయనకు పేరు. ఏ రోగానికైనా నామమాత్రంగానే రోగుల నుంచి రూ.20 ఫీజు తీసుకుని ఆయన వైద్యం చేసేవారు. 1940లో జన్మించిన డాక్టర్ ప్రకాశరావు తొలుత బిఎస్‌సి పూర్తి చేసి ఆ తర్వాత ఎంబిబిఎస్ చేసి, అనంతరం ఎంఎస్ జనరల్ సర్జరీ కోర్సు పూర్తి చేశారు. ఆయన మృతి సమాచారం తెలిసిన వెంటనే పెద్ద సంఖ్యలో ప్రజలు మిగతా 2లో..

### బిఎన్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

▶ వార్త 5లో..

### యువ నాయకత్వానికి వేదిక 'విశాఖ తరంగ్'

▶ వార్త 2లో..

### లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలి

▶ వార్త 8లో..

మాట్లాడుతున్న ఆర్‌జెడి విజయభాస్కర్

## ప్రశ్నించేతత్వంతోనే శాస్త్రీయ చైతన్యం

చెకుముకి సైన్స్ సంబరాల్లో ఆర్‌జెడి విజయభాస్కర్ వార్త 4లో..

## ప్రమాదాల నివారణకు పటిష్ట ప్రణాళికలు

◆ రోజుకు రిజిస్టర్ అవుతున్న వాహనాలు 250 ◆ పెరిగిన ఇవి వాహన కొనుగోళ్లు

◆ 'కర్నూలు' ఘటన తర్వాత అంతటా అప్రమత్తత

◆ 'ప్రజాశక్తి'తో విశాఖ జిల్లా రవాణా అధికారి ఆర్‌సిహెచ్ శ్రీనివాస్

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

'రాష్ట్రంలో కర్నూలు బస్సు ప్రమాద ఘటన తర్వాత అప్రమత్తం అయ్యాం. ఇలాంటి ఘటనలు అత్యంత విచారకరం. ఒక్క కర్నూలే కాదు తెలంగాణ, ఇతర రాష్ట్రాల్లోనూ దురదృష్టకర ప్రమాదాలు వేదనను మిగుల్చుతున్నాయి. ఈ తరహా ప్రమాదాలను నివారించడానికి ముందస్తు పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్లేందుకు రవాణా శాఖలో పలు నిర్ణయాలు చేశాం' అని విశాఖ జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఒ) ఆర్‌సిహెచ్.శ్రీనివాస్ వెల్లడించారు. 'ప్రజాశక్తి'కి ఆయన ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను ప్రస్తావించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

**విశాఖలో బస్సుల పరిస్థితిపై విచారణ చేపట్టారా?**

విశాఖ జిల్లాలో 12 అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులను సీజ్ చేయగా అందులో 6 ట్యాక్స్ చెల్లించనివి ఉన్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సర్వీసుల పరిస్థితిపై నివేదికలు రప్పించుకుని సమీక్షిస్తున్నాం.

**జిల్లాలో వాహనాల పరిస్థితేంటి ?**

రోజుకు 250 వాహనాలు రిజిస్టర్ అవుతున్నాయి. ప్రస్తుతం 38122 మోటార్ సైకిళ్లు రోడ్లపై తిరుగుతున్నాయి. కార్లు 1795 ఉన్నాయి. 2024 జనవరి నుంచి డిసెంబరు వరకూ 51,710 రిజిస్టర్ అయ్యాయి. 2025 జనవరి నుంచి నవంబర్ వరకూ 48016 రిజిస్టర్ అయ్యాయి. గాజువాక ప్రాంతంలో గత ఏడాదిలో 13,193 రిజిస్టర్ కాగా ఈ సంవత్సరం ఇప్పటివరకూ 12,204 రిజిస్టర్ అయ్యాయి.

**పెరుగుదల రేటు ఎలా ఉంటోంది? ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతున్నాయా?**

డిసెంబరు 30 నాటికి మరో ఐదు వేలు మోటార్ వాహనాలు పెరిగే అవకాశాలున్నాయి. కార్లు మరో 200 వరకూ పెరగనున్నాయి. మొత్తం వాహనాల్లో ఎలక్ట్రిక్ వాహనాలు 20 శాతం ఉంటున్నాయి. ఇంతలా ఇవి పెరగడానికి కారణం పన్ను మినహాయింపు. కార్ లేదా టూ వీలర్‌కు ఇది వర్తించడంతో ఆ సంఖ్య నానాటికీ పెరుగుతోంది.

## మొదటి పేజీ తరువాయి..

### డాక్టర్ కెఎస్.ప్రకాశరావు మృతి

తరలివచ్చారు. పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. శనివారం రాత్రి ఆయన మరణించగా దూర ప్రాంతంలో ఉన్న కుటుంబ సభ్యుల రాక కోసం పార్థివ దేహాన్ని భద్రపరిచి ఉంచారు. సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

### కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ కమిటీ నియామకం

**ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్:** పాతనగరంలోని బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఉత్సవ కమిటీని ప్రభుత్వం నియమించింది.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సిఫార్సు మేరకు నియమించబడ్డ కమిటీలో 13 మంది ఉండగా, వీరిలో 32 వ వార్డు జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు, వాకముల్ల అక్కలనాయుడు,ధనలకోట మాధురి, చింతపల్లి విమలకుమారి, నల్లబల్లి వెంకట లక్ష్మి, కేదార లక్ష్మి, ఇందన భద్రరావు, మేడపాటి శ్రీధర్,యేంద్ర విజయలక్ష్మి, భూమిరెడ్డి కష్ణారావు, కొప్పల రామ్‌కుమార్,ఎం. లక్ష్మి నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్ శర్మ(ఆలయ అర్చకుడు) ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ,ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ, కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలను విజయవంతంగా జరిగేందుకు కషి చేయాలని వారిని అభినందించారు.

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా గాయత్రి

**ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ :** కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా కాండవ గాయత్రి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆమెకు నియామక ఉత్తర్వులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు(హాసిని వర్మ) అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

### ఘనంగా వాల్‌చంద్ హీరాచంద్ జయంతి

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, పారిశ్రామికవేత్త వాల్‌చంద్ హీరాచంద్ దోషి 143వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కమాండర్ గిరిదీప్ సింగ్, ఫంక్షనల్ డైరెక్టర్లు, ఆఫీసర్స్ అసోసియేషన్, గుర్తింపు పొందిన సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు వాల్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిదీప్ సింగ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సంస్థకు 'మినిరత్న' హోదా లభించడం, వ్యవస్థాపకుని కల నెరవేరినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసారు.

నివాళి అర్పిస్తున్న గిరిదీప్ సింగ్

**ఎవరీ హీరాచంద్**

1882 నవంబర్ 23న జన్మించిన వాల్‌చంద్ హీరాచంద్ భారత పారిశ్రామిక రంగానికి చేసిన సేవలు అనన్యసామాన్యం. ఆయన భారతదేశంలో మొట్టమొదటి ఆధునిక షిప్‌యార్డ్‌ను, మొట్టమొదటి విమాన కర్మాగారాన్ని, మొట్టమొదటి కార్ల కర్మాగారాన్ని స్థాపించారు. ముఖ్యంగా 1940 ప్రారంభంలో ఆయన విశాఖపట్నంలో స్థాపించిన సింధియా షిప్‌యార్డ్ ఆధునిక భారతీయ నౌకానిర్మాణంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది తరువాత జాతీయం చేయబడి హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందింది.

## యువ నాయకత్వానికి వేదిక 'విశాఖ తరంగ్'

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** యువ నాయకత్వానికి వేదిక 'విశాఖ తరంగ్ 2025' అని వక్తలు అన్నారు. 78వ ఎన్‌సిసి దినోత్సవ వేడుకలలో భాగంగా ఎన్‌సిసి గ్రూప్ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో ఈ విశాఖ తరంగ్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టింది. ఎయు ఉపకులపతి ప్రొఫెసర్ జిపి.రాజశేఖర్ ముఖ్య అతిథిగా, తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి రాజశేఖర్ మాట్లాడుతూ క్యాడెట్లను అభినందించి, వారి ప్రొఫెషనలిజాన్ని ప్రశంసించారు. ఆంధ్ర యూనివర్సిటీ, ఎన్‌సిసి ఇండియన్ నేవీ మధ్య భవిష్యత్తులో భాగస్వామ్యాలను ఏర్పరచడానికి తాను ఆసక్తిగా ఉన్నానని తెలియజేశారు. సుశీల్ మీనన్ మాట్లాడుతూ తన ఎన్‌సిసి ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 200 మంది క్యాడెట్లు చేపట్టిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, డ్రిల్, థీమాటిక్ ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాల నుంచి పలువురు సీనియర్ రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కోవిడ్-19 టీకా పనితనంపై పరిశోధనలు

**ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ:** ఎయులో పిజి చదువుతున్న విద్యార్థుల బృందం రెండున్నర సంవత్సరాలుగా కోవిడ్-19 టీకా పనితనంపై బహు పరిశోధనలు చేసి, ఇటీవలే కరోనా వైరస్ కోవిడ్-19 టీకా నుండి తప్పించుకొనే ఒక నూతన విధానాన్ని కనుగొన్నారు. టీక్యాబ్స్ - ఇ ప్రయోగశాల వ్యవస్థాపకులు ప్రొఫెసర్ రవికిరణ్ యేడిది బృందానికి మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ స్పైక్ ప్రోటీన్ లో కొన్నిభాగాలు అస్థిరత్వం కలిగి ఉండడం వలన అవి ఘనపదార్థాలుగా కాకుండా క్షణికకాలం పాటు ద్రవస్థితిలోకి పరివర్తనం చెందుతాయని అందువలన మనం తీసుకున్న కోవిడ్-19 టీకా ప్రభావంతో శరీరంలో ఉత్పత్తైన ప్రతిరోధకాలు అయోమయ పరిస్థితిలో వైరస్‌ను నిరోధించే సామర్థ్యాన్ని కోల్పోతాయి అని ప్రొఫెసర్ రవికిరణ్ యేడిది తెలిపారు. తన బృందంలోని విద్యార్థులు ముఖ్యంగా మణికంఠ సోడసాని, అభినవ్ గ్రంధి, నిహారిఖ మూకల, జాహ్నవి చింతలపాటి, మాధురి విస్సాప్రగడ బయోఫీసిక్స్, కంప్యూటర్ సిములేషన్స్, మోలెక్యూలర్ బయాలజీ , బయోకెమిస్ట్రీ మరియు జీన్ క్లోనింగ్ ప్రయోగాలు చెయ్యగా మధుమిత అగ్గున్న పలు సాఫ్ట్‌వేర్ పద్ధతులను ఈ ప్రయోగాలతో జోడించాడన్నారు. ఇటీవల ప్రతిష్టాత్మక ఎల్సేవియర్ అంతర్జాతీయ శాస్త్రీయ పత్రిక బిబిఎలో దీనిగురించి ప్రచురించటం జరిగిందన్నారు. ప్రొఫెసర్ రవికిరణ్‌ను ఆయన బృందాన్ని విసి ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ అభినందించారు.

### టిట్టిభ సత్యాగ్రహ దీక్షకు ఐద్వా మద్దతు

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** మాతృ భాష తెలుగు మనుగడ కోసం, రక్షణ కోసం తెలుగు దండు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పరవస్తు సూరి చేపట్టిన టిట్టిభ సత్యాగ్రహ దీక్ష ఆదివారానికి 14వ రోజుకు చేరింది. దీక్షా శిబిరాన్ని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి, శ్రామిక మహిళ కన్వీనర్ పి.మణి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పరవస్తు సూరి మీడియాతో మాట్లాడుతూ 14 రోజులుగా సత్యాగ్రహం నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించు కోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారంతో విశాఖలో దీక్ష విరమించి, విజయవాడ కరకట్టకు చేరుకొని అక్కడ ఇదే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

---

**NOTICE UNDER ORDER 21 RULE 54 OF C.P.C.**
**IN THE HONOURABLE COURT OF THE 5TH ADDITIONAL DISTRICT JUDGE (MAHILA) AT VIZINAGARAM.**
**EP 38/2025 IN AC 3/2022**

BETWEEN:
M/S Shriram Finance Limited, rep. by GPA Holder BonamGowriSankar ...D.Hr.
AND:
1.SaiSadguru Finance Corporation
2.GoluguriSarreddy
3.GoluguriVenkata Lakshmi ...J.Dr's.

**NOTICE TO J.Dr. 2 and 3**

**J.Dr. 2 GoluguriSarreddy, S/o Abbai @Gangireddy,** Residing at 29-5-2, Flat No.G-1, Gollalapalem, Old Jail Road, Dabagardens, VISAKHAPATNAM.
**J.Dr. 3 GoluguriVenkata Lakshmi, W/o Sarreddy. -** Rest. Do-

Take notice that the above application filed by the above said applicant Under Order 21 Rule 54 posted for your notice and appearance on **16-12-2025 at 10-30 AM** before the said Honourable court if you want to contest the matter you may do so either in person or by duly instructed pleader. If you fails to appear before the Honourable court at the above said date and time, the matter will be decided ex-parte in your absence.

BY ORDER OF THE HONOURABLE COURT.
**DAMISETTI RAMA RAO,** ADVOCATE,
VIZIANAGARAM, 9848054656

---

**బహిరంగ నోటీసు**
**మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**
**ఇ.పి.5/2020 ఇన్ ఓ.యస్.59/2010**

ఏటూరి రాజు .....డిక్రీ హోల్డర్
మరియు :
దొగ్గ సింహాచలం వగైరాలు ......జె.డి.ఆర్.లు
1) దొగ్గ సింహాచలం, తండ్రి సోమినాయుడు, వయుస్సు 56 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం. (కాలం చేసినారు)
2) దొగ్గ పార్వతి, భర్త సింహాచలం, వయుస్సు 54 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం. ... 2వ జే.డి.ఆర్
3) దొగ్గ సత్యనారాయణ, తండ్రి లేటు సింహాచలం, వయసు 42 సం॥లు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్. పాలెం, విశాఖపట్నం.
4) దొగ్గ గణేష్, తండ్రి లేటు సింహాచలం, వయసు 42 సంవత్సరాలు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.
5) దొగ్గ భవాని, తండ్రి లేటు సింహాచలం, వయసు 46 సంవత్సరాలు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.
6) దొగ్గ నాగమణి, తండ్రి లేటు సింహాచలం, వయసు 44 సంవత్సరాలు, పాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం. .....1వ జే.డి.ఆర్ వారసులు

పై నెంబరు అమలులో డిక్రి హల్డర్ అయిన ఏటూరి రాజు అను వారు పై నెంబరు అమలును మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో మీ పైన ఓ.యస్. నెం.59/2010 దావాలో డిక్రి కాబడిన ప్రకారము సదరు పైకము రూ.2,70,249/- లును అమలు షెడ్యూల్ లో చూపిన ఆస్తిని జప్తు చేసి వేలం ద్వారా రాబట్టుకొనే నిమిత్తం పై నెంబరు అమలును దాఖలు చేసిన దరిమిలా 1వ జే.డి.ఆర్ కాలం చేసినందున 3 నుండి 6 రేస్పాడెంట్లు ఆయన వారసులు అయినందున పై అమలులో మిమ్ములను చేర్పించుటకు గాను పిటిషను వేసినందున చేయగా అందున కోర్టు వారి ఉత్తర్వులు మేర మీకు నోటీసు జారీ చేసి యున్నందున ఈ బహిరంగ నోటీసు ద్వారా సదరు అమలు **19.12.2025** నాటికి వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న అమలులో మీకు వాదన ఉన్న యెడల మీ వ్రాతమూలక స్టేట్మెంట్ వగైరాలు ఉన్న యెడల వాటితో సహ పై వాయిదా తేదీన, సదరు కోర్టులో వ్యక్తిగతముగా గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరై తమ వాదన మరియు లిఖితములను దాఖలు జేయవలసినదిగా మహారాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. పై చెప్పబడిన తేదిన హాజరు కాకుండ తప్పి పోయే యెడల మీ పరోక్షమందు పై వాద్యమును విమర్శ చేసి మహారాజశ్రీ కోర్టు వారు తీర్మానించడమగునని కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**ఎమ్. బెనర్జీ,**
ఏడ్వోకేట్, బొబ్బిలి,
విజయనగరం జిల్లా,
సెల్ నెం.9440592366.

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం**
**O.S.No.54/2021**

**Between:-**
1. Mrs. Rapaka Papa
2. Mr. Repaka Siresh
3. Mrs. Rapaka Sridevi **...Plaintiffs**

And

Mr. Alapati Ramakrishna Rao (Died) and Others **...Defendents**

**D4.** Mrs Alapati Kavitha @ Jayanthi Kavitha D/o. Late Alapati Ramakrishna Rao, W/o. Jayanthi Koushik, Aged about 48 yrs, Occ.Unknown R/o.49-54-1/8, Green Park Area, Visakhapatnam.
**D5.** Mr. Alapati Kiran S/o.Late Alapati Ramakrishna Rao, W/o. Jayanthi Koushik, Aged about 48 yrs, Occ.Unknown R/o.49-54-1/8, Green Park Area, Visakhapatnam.
**D6.** Mr. Alapati Saritha D/o. Late Alapati Ramakrishna Rao, W/o. Jayanthi Koushik, Aged about 48 yrs, Occ.Unknown R/o.49-54-1/8, Green Park Area, Visakhapatnam. **...4,5,6 Deffendants**

పై గ్రంధము దావాలో 4,5,6 డిఫెండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపిన మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.12-12-2025వ** తేదీన ఉదయం **గం॥10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**G.శ్రీకాంత్**
అడ్వకేట్
రాజమండ్రి
రాజమండ్రి
23-11-2025

---

**ప్రకటన**
**మహారాజశ్రీ గజపతినగరం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో**
**OS 131/2018**

Between :
గొర్లి చరిష్మ D/o అప్పలస్వామి
గొర్లి వెంకటి S/o అప్పలస్వామి మైనర్లు అయినందున వారి తరపున గార్డియన్ తల్లి అయిన గొర్లి సంతోషి @ సంతోషమ్మ ....పిటిషనరు - వాదులు
And :
గొర్లి అప్పలస్వామి మరియు ఇతరులు ......రెస్పాండెంట్సు-ప్రతివాదులు
5వ రెస్పాండెంటు-ప్రతివాది :- ఆర్నిపల్లి శ్రీదేవి W/o సుందరరావు, గృహిణి, D.No. 22-1/11 జైలు రోడ్డు, గొల్లలపాలేం, రామాలయం దగ్గర, డాబాగార్డెన్స్, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో 5వ రెస్పాండెంటు-ప్రతివాదిగా చేర్పించమని వాదులు శ్రీ గజపతినగరం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను **తే 5-12-2025ది** నాటికి వాయిదా అయి ఉన్నది. సదరు దినమున **ఉదయం గం॥ 10-30 నిమిషాల**కు మీరు స్వయంగా కాని లేక బోగట్టా ఇచ్చిన ప్లీడరు గారు ద్వారా కాని పై కోర్టులో హాజరు కావలసినదిగా ఆజ్ఞాపించడమైనది. పైన చెప్పబడిన తారీఖున మీరు కోర్టుకు హాజరు కాకుండా తప్పిన యెడల మీ పరోక్షమందు పై పిటిషను విమర్శ చేసి తీర్మానించుట జరుగునని మీరు తెలుసుకోవలసినది అని ఈ ప్రకటన ద్వారా తెల్పడమైనది.

**శ్రీ కె.రమణాజి**
న్యాయవాది, గజపతినగరం,
విజయనగరం జిల్లా,
AP 451/1986
తేది: 22-11-2025
Cell No: 9849343322

---

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM**
**E.P. 32/2023 in O.S.3/2020**

Between:
Smt. Jamalapurapu Pushpalatha ...D.Hr/Plaintiff
And
Sri Chaparala Venkata Ranga Rao & 7 others ...J.Drs/Defendants

**NOTICE**

To,
**J.Dr-1: Sri Chaparala Venkata Ranga Rao,** S/o. Late Seshayya, Hindu, aged 78 years, Retired Employee, R/at D.No.21/22, EWS Quarters, BHPV Township area, Autonagar, Visakhapatnam-530012.

Please take notice that the above named D.Hr filed execution petition against you under Order XXI Rule 64 and 66 of C.P.C. for sale of the E.P. schedule property. The matter stands posted to **04-12-2025** for your notice and appearance. So, you are hereby informed to appear before the Hon'ble VI Addl. Civil Judge (Senior Division) Court at Visakhapatnam on **04-12-2025** at **10:30A.M** in either in person or through an Advocate, failing which an exparte order will be passed against you.

(By Order of the Hon'ble Court)
**BEVARA SATYANARAYANA**
**KARRI (K) DEEPTHI SREE**
Advocates,Visakhapatnam.

---

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VIZIANAGARAM**
**AS.No. 79/2025**

Between:
Smt. Pilla Vijaya Lakshmi ....Appellant
And:
Sri. Pilla Chandra Mohan Rao & another

**NOTICE TO 1st RESPONDENT**

**R1:** Sri Pilla Chandra Mohan Rao, S/o Late Venkata Ramana, Yard Master, East Cost Railway, R/o D.No. 49-36- 36/1, Akkayyapalem, NGO Colony, Visakhapatnam.

Take notice that the above matter stands posted to 01.12.2025 for the appearance of 1st respondent before this Honourable Court in person or through an Advocate on **01.12.2025 at 10:30 AM** in the above Court, failing which the matter will be heard and determined in your absence

(by order of the Honourable Court).

**REDDI. SURYANARAYANA,**
M.A., LL.B.,
Advocate, VIZIANAGARAM
Mobile:9966361915

## అనంతుని దర్శించుకున్న ఎంపీ

ఎంపీ శ్రీభరత్‌ను సత్కరిస్తున్న స్థానిక నేతలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రంలోని అనంత పద్మనాభస్వామిని ఆదివారం విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ దర్శించుకున్నారు. ముందుగా కొండపై అనంత పద్మనాభస్వామిని తర్వాత కొండ దిగువన కుంతీ మాధవస్వామిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతించారు. ప్రత్యేక పూజల అనంతరం ఎంపీ శ్రీభరత్‌కు స్థానిక ఎంపిటిసి కె.లక్ష్మీనాయుడు అనంతుని చిత్రపటాన్ని బహూకరించారు మండల తెలుగు యువత అధ్యక్షులు కెవి.సత్యనారాయణ, రాము పాల్గొన్నారు

**వర్గ విభేదాలతో కార్యకర్తలు దూరం!**

అనంత పద్మనాభస్వామి దర్శనానికి ఎంపీ శ్రీభరత్ వస్తారని టిడిపి వాట్సాప్ గ్రూపులో మెసేజ్‌లు పెట్టినప్పటికీ, పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు రాకపోవడంపై స్థానికంగా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఎంపీ వెంట ఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే ఉండడాన్ని టిడిపిలోని గ్రూపుల గొడవలే కారణమని భావిస్తున్నారు. మండలంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొనే ఏ కార్యక్రమానికీ ఎంపీ రాకపోవడం, ఇపుడు ఎంపీ పర్యటనకు నేతలంతా డుమ్మా కొట్టడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## బీమా పరిహారం చెక్కుల అందజేత

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణించిన ఐదుగురు జనసేన క్రియాశీలక సభ్యత్వం కలిగిన కార్యకర్తల కుటుంబాలకు ఆదివారం విజయవాడలో ప్రమాదబీమా చెక్కులను అందజేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.ఐదు లక్షల చొప్పున ఎమ్మెల్సీ నాగబాబు, తమ్మిరెడ్డి శివశంకర్, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల అందజేశారు. జనసేన 8వ వార్డు అధ్యక్షులు శాఖరి శ్రీనివాస్, భీమిలి మండల అధ్యక్షులు నక్క శ్రీధర్, ఉమ్మిడి ప్రవీణ్ కుమార్, దినేష్ పాల్గొన్నారు.

# రహదారిపైనే మురుగు నీరు

- రాకపోకలకు ప్రజలు, వాహనదారుల ఇక్కట్లు
- కాలువల్లో పూడికలు తొలగించకపోవడమే కారణం
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు, నేతలు

ప్రజాశక్తి -గాజువాక : దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి సబ్బవరం వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు నీరు ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జివిఎంసి ఆరోజోన్ 88వ వార్డు, వెదుళ్లనరవ మర్రిచెట్టు వద్ద రోడ్డుపైనే నిరంతరం మురుగునీరు ప్రవహిస్తుండడంతో రూ. కోట్ల వ్యయంతో నిర్మించిన రహదారి పాడయ్యే పరిస్థితి ఉన్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

మర్రి చెట్టు దగ్గర రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

రహదారిని ఆనుకొని మురుగు కాలువలు ఉన్నప్పటికీ, వాటిల్లో ఆటంకంతో నీరు ప్రవహించే పరిస్థితి లేకపోవడంతో నేరుగా రోడ్డుపైకెక్కి అడ్డంగా ప్రవహిస్తోందని స్థానికులు అంటున్నారు. సమస్యను స్థానిక కార్పొరేటర్ దృష్టికి కొందరు తీసుకెళ్లినప్పటికీ పరిష్కారచర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు విస్మయపోతున్నారు. మురుగుకాలువల్లో పూడికలను తొలగిస్తే పరిష్కారమయ్యే సమస్యకు నెలల తరబడి అధికారులు, నేతలు ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మొంథా తుపాను నుంచి నెలరోజులకు పైగానే ఇక్కడి మురుగుసమస్య మూలుగుతున్నా దాన్ని చక్కదిద్దే సమయం సంబంధిత యంత్రాంగానికి గానీ, అధికారులుగానీ చిక్కడం లేదాయనిస్థానికులు ప్రశ్నిస్తున్నారు.. ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టి మురుగునీరు రోడ్డెక్కకుండా చర్యలు చేపట్టకపోతే, రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్డు పాడవ్వడం ఖాయమని పలువురు అంటున్నారు. దీన్నిలాగే నిర్లక్ష్యంగా వదిలేస్తే ఇక్కడ రోడ్డంతా గోతులమయమై వాహన రాకపోకలకు ఇక్కట్లుతోపాటు, క్రమేణా ఇళ్ల మధ్యకు మురుగునీరు చేరే ప్రమాదం ఉందని, తద్వారా ప్రజలు రోగాల పాలవుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## 'యుఎం స్ట్రోక్ అప్‌డేట్ 2025'పై సదస్సు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సల్లో ఆధునిక మార్పులు వైద్య సాంకేతికతలపై అవగాహనకు నోవాటెల్ హోటల్‌లో 'యుఎం స్ట్రోక్ అప్‌డేట్ 2025' పేరిట ఆదివారం సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో వైద్య నిపుణులు బ్రెయిన్ స్ట్రోక్‌కు సంబంధించిన తాజా చికిత్సలు, కొత్త సాంకేతికతలు, వాటిని సమర్థంగా ఉపయోగించే విధానాలపై విస్తృతంగా చర్చించారు. న్యూరో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్ చీఫ్, డాక్టర్ శివశంకర్ దలై, మాట్లాడుతూ 'యుఎం స్ట్రోక్ అప్‌డేట్' నినాదంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహనకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ఏపిలోని వివిధ ప్రాంతాల నుంచి 350 మంది సీనియర్, జూనియర్ డాక్టర్లు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. బ్రెయిన్‌స్ట్రోక్‌కు చుట్టుపక్కల వారు అప్రమత్తత సకాలంలో స్పందించడం ఎంతో ముఖ్యమని డాక్టర్ దలై తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ ఉదయ్ ఎస్.లిమాయి, డా.మాధ్యూచరణ్, డా. అరవింద్ వర్మ దాట్ల వంటి పలువురు సీనియర్ న్యూరాలజిస్టులు s పాల్గొని, బ్రెయిన్ స్ట్రోక్ నిర్వహణ నివారణకు విలువైన సలహాలు, సూచనలను వైద్యులతో పంచుకున్నారు.

# ఉపయుక్తంగా పిసిఆర్,ఆక్వా ల్యాబ్

- మత్స్య ఉత్పత్తుల్లో అవశేషాల గుర్తింపు ప్రయోగశాల
- రొయ్యిల పెంపకందారులకు అన్నివిధాలా ప్రయోజనకారి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు చేపలుప్పాడ, కొత్తూరులో మత్స్య సాంకేతిక పరిజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆక్వాల్యాబ్ ఈరంగంలోని వారికి ఎంతో ప్రయోజనకారిగా ఉంటోంది. మత్స్య ఉత్పత్తుల్లో యాంటీ బయోటిక్, ఫెస్టిసైడ్ వంటి అవశేషాలను గుర్తించి విశ్లేషించడం ద్వారా ఆయా కీలక సమస్యలను అధిగమించి సుస్థిర సాగుతో పాటు విదేశీ మారకద్రవ్యాన్ని మరింతగా పెంపొందించేందుకు దోహదపడుతోంది. ఇక్కడున్న మైక్రో బయాలజీ ల్యాబ్‌లో టోటల్ ప్లేట్‌కౌంట్ (బ్యాక్టీరియా), విబ్రియో కౌంట్, ఎరోమోనాస్, సూడోమోనాస్, ల్యూమినస్ (బ్యాక్టీరియా) నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు.నీటి విశ్లేషణ ల్యాబ్‌లో పిహెచ్, సెలినిటీ, ఆల్కలైనిటీ, నీటిలో కలిగి ఉన్న ఆక్సిజన్, అమ్మోనియా, ఐరన్, హైడ్రోజన్ సల్ఫైడ్, సూక్ష్మజీవుల వ్యాధి నిర్ధారణ, మేత నాణ్యత విశ్లేషణ తదితర పరీక్షలు చేస్తున్నారు.

కొత్తూరులోని పిసిఆర్ అండ్ ఆక్వాల్యాబ్

**కనీస రుసుముతో సేవలు**

ఒక్కో పరీక్షకు సేవా రుసుం రూ 50 లు మొదలు రూ 100 ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. పిసిఆర్ ల్యాబ్‌లో రొయ్య పిల్లలకు సోకే తెల్లమచ్చల వ్యాధి వైరస్ నిర్ధారణ, ఇహెచ్‌పి, డబ్ల్యుఎస్ఎస్, ఐహెచ్‌హెచ్ఎన్ వి పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షలకు సేవా రుసుం రూ 800 చెల్లించాలి. రొయ్య పిల్లల ఆరోగ్య నిర్ధారణ పరీక్షలు మాత్రం ఉచితంగా నిర్వహిస్తున్నారు.

**చేపట్టిన పరీక్షలు**

2024 -25లో మైక్రో బయాలజీ 62 పరీక్షలు, ఇహెచ్‌పి 90 పరీక్షలు, డబ్ల్యుఎస్ఎస్‌వి 54, ఐహెచ్‌హెచ్ ఎన్‌వి 18,మొత్తంగా 224 పరీక్షలు నిర్వహించారు.2025 జనవరి నుంచి అక్టోబర్ వరకు మైక్రో బయాలజీ 19, ఇహెచ్‌పి 50, డబ్ల్యుఎస్ఎస్‌వి 26, ఐహెచ్‌హెచ్ఎన్‌వి 6, మొత్తంగా ఈ 10 నెలల కాలంలో 101 పరీక్షలు చేశారు ఇక 2024 -25 లో 266 నీటి విశ్లేషణ పరీక్షలు, జనవరి నుంచి అక్టోబర్ వరకు 180 పరీక్షలు చేశారు.

**పరీక్షల తర్వాతే రొయ్యపిల్లల కొనుగోలు**

జివిఎంసి నాలుగో వార్డు బీచ్ రోడ్డు మంగమారిపేట, తిమ్మాపురం ప్రాంతాల్లో 14 హేచరీలు ఉండగా, ప్రస్తుతం 4 వినియోగంలో ఉన్నాయి ఇతర ప్రాంతాలు, జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి రొయ్య పిల్లలు కొనే రైతులు వాటి ఆరోగ్య పరిస్థితి, నీటి విశ్లేషణ, రొయ్య పిల్లల ఎదుగుదల, వయసు ఇలా తదితర పరీక్షలు ఇక్కడి పిసిఆర్ ల్యాబ్‌లో చేసుకుని రొయ్య పిల్లలు కొంటారు. ఉప్పు నీటిలో, చెరువులో రొయ్య పిల్లల పెంపకందారులు వాటిని పెంచేముందు నీటి విశ్లేషణ పరీక్షలు కూడా ఇక్కడే చేయించుకుంటారు ఇక్కడి ల్యాబ్ ఇన్‌ఛార్జిలుగా తులసి, భాగ్యలక్ష్మి విధులు నిర్వహిస్తున్నారు.

## అందుబాటులో పిసిఆర్ ల్యాబ్

రొయ్య పిల్లల పెంపకందారులకు ఇక్కడ పిసిఆర్ ల్యాబ్ అందుబాటులో ఉంది. సాధారణ సేవా రుసుం చెల్లించి ఇక్కడి ప్రయోగశాలలో రొయ్య పిల్లలకు వివిధ రకాల పరీక్షలు చేయించుకునే సౌలభ్యం ఉంది.ఇక్కడ తర్వాత కాకినాడలో ఉన్న రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అత్యాధునిక ప్రయోగశాలలో తుది పరీక్షలు చేస్తారు. అక్కడ నుంచి ఫైనల్ రిపోర్ట్ ఇక్కడకు వస్తుంది.

**ఆర్ ఈశ్వర్‌రాజు,మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భీమునిపట్నం**

## నేరాలు ఘోరాలు

### చోరీ కేసులో డ్రైవర్ అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆర్‌టిసి బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికురాలి బ్యాగ్ నుంచి బంగారం, వెండి ఆభరణాలను చోరీ చేసిన కేసులో అవుట్ సోర్సింగ్ డ్రైవర్‌ను ఎంవిపి క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ కేసు వివరాలను ద్వారక క్రైమ్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు ఆదివారం వెల్లడించారు. నగరంలోని నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన బర్నికాన లీలావతి కుటుంబంతో కలిసి నిడదవోలు వెళ్లి మరలా తిరిగి ఈ నెల 19న సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో విశాఖపట్నం వచ్చేందుకు రాజమండ్రి ఆర్‌టిసి బస్టాండ్ వద్ద సింగిల్ డ్రైవర్ సూపర్ లగ్జరీ బస్సు ఎక్కింది. రాత్రి 8 గంటల సమయంలో విశాఖపట్నం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు దిగి నక్కవానిపాలెంలోని వారి ఇంటికి చేరుకుంది. బ్యాగులో వస్తువులను సరిచూసుకోగా పర్స్ కనిపించలేదు. అందులో 93 గ్రాముల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి పట్టీలు, ఎటిఎం కార్డు పోయినట్టు గుర్తించి 21న ఎంవిపి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ టి.రవికుమార్ కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఇంతలో లీలావతి ఫోన్‌కు ఆమె ఎటిఎం కార్డు ఉపయోగించి పది వేల రూపాయలు విత్ డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో సంబంధిత ఎటిఎం సెంటర్ వద్ద సిసి ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలించారు. దొంగతనానికి పాల్పడింది లీలావతి ప్రయాణించిన బస్సు డ్రైవర్ గొల్లపల్లి నాగ సూర్య వరప్రసాద్ అని నిర్ధారణ అయింది. 22న విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద అతనిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించగా అతడు నేరాన్ని అంగీకరించాడు. అతని నుంచి సుమారు 93 గ్రాముల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి పట్టీలు, రూ.6530ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన రవికుమార్, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## నందగిరినగర్‌లో పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి- సీతమ్మధార : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కయ్యపాలెం దరి నందగిరి నగర్‌లో ఆదివారం ఉదయం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సిఐ ఉమాకాంత్, ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో పోలీసులు నందగిరినగర్‌లో ఇంటింటా తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని పది బైక్‌లు, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్ ఉన్న రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ ఉమాకాంత్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా సిపి ఆదేశాలతో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు.

## రన్ ఫర్ అంబేద్కర్ విజయవంతం

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ: భీమ్ సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సంబరాలలో భాగంగా రన్‌ఫర్ అంబేద్కర్ కార్యక్రమం విజయవంతమైందని భీమ్‌సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి సిద్ధార్థ తెలిపారు. ఈ సందర్భంగా రవి సిద్ధార్థ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను లక్ష్యాలను ప్రజలకు అవగాహన కలిగించే దిశగా 2015 నుంచి ఈ రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని విశాఖ బీచ్ లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రన్‌కు విశాఖలోని ప్రజలందరూ పాల్గొనడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్‌బాబు మాట్లాడుతూ బీం సేన ఎన్నో ఏళ్లుగా ఈ రన్‌ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని చేస్తుందని 11 వ ఏడాది విజయవంతంగా పూర్తి చేసిందని తెలియజేశారు.

## ఆధునిక క్రీడా శిక్షణ సంస్థలు అవసరం

ప్రజాశక్తి -తగరపువలస : క్రీడల్లో నైపుణ్యం, ఉత్సాహం పెంపొందించడానికి ఆధునిక క్రీడా శిక్షణ సంస్థలు అవసరమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఆదివారం తగరపువలస బాలజీనగర్‌లో కొయ్య ఓంకార్ యాదవ్ ఆధునిక సదుపాయాలతో నిర్మించిన హిట్ బాక్స్ టఫ్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బాక్స్ క్రికెట్ పిచ్ నిర్మించామని ఓంకార్ వివరించారు. క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాకారులకు గ్రౌండ్ ట్రైనింగ్, అనుబంధంగా శారీరక ట్రైనింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, కొయ్య సుధారాఘవి, పతివాడ రాంబాబు, డాక్టర్ రామకృష్ణ, బాసర విద్యాసంస్థల ప్రిన్సిపల్ రమేష్, రామచంద్రరాజు పట్టణ టిడిపి అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు. పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వంతోనే శాస్త్రీయ చైతన్యం

- జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యాశాఖ ఆర్‌జెడి విజయభాస్కర్
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.. విజేతలకు బహుమతుల ప్రదానం

అనకాపల్లిలో విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి- విశాఖపట్నం : పాఠశాలలో ప్రశ్నించడం నేర్పించినపుడే విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందుతుందని పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ అన్నారు. ఆదివారం ఎన్ఎడి జంక్షన్‌లోని రామకృష్ణ స్కూల్‌లో జన విజ్ఞానవేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో మాట్లాడుతూ ప్రశ్నించేతత్వాన్ని నిరోధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వ్యవహరించరాదన్నారు. సామాజిక చైతన్యాన్ని పెంచుకుని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గైనకాలజిస్టు డాక్టర్ వైఎల్. నరసింగరావు మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను ఎత్తిచూపడంలో ముందుండే జనవిజ్ఞాన వేదిక సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు జిల్లా కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెసెల్ కమిషన్ సభ్యురాలు రహీమున్నీసా బేగమ్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. శాస్త్రీయ దృక్పథంతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రోత్సహించేలా విద్య ఉండాలన్నారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక లక్ష్యాలు, ఆశయాలను, కార్యక్రమాలను వివరించారు. అనంతరం జిల్లాస్థాయి చెకుముకి పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో జరిగిన పరీక్షల్లో విజయం సాధించిన విశాఖ వేలీ స్కూలు(ప్రైవేటు పాఠశాలల విభాగం), పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం-1 విద్యార్థులు ఈనెల 21, 22, 23 తేదీల్లో కాకినాడ జెఎన్‌టియులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పరీక్షల్లో పాల్గొంటారన్నారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎల్.కృష్ణారావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జి.మురళీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎఆర్‌కె.ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు శేషగిరిరావు, సీనియర్ నాయకులు పి.వి.గోపాలరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.పరశురాం, ఉపాధ్యక్షులు డాక్టర్.పి.లక్ష్మణస్వామి సమతా కన్వీనర్ ఇందు శ్రీనివాస్, చిలకా మూర్తి, కొండలరావు, శ్రీకాంత్, అడ్వకేట్లు అప్పలరెడ్డి, ఎ.సుధాకర్, ఎం.వెంకటరాజు, రత్నారావు, నరసింహమూర్తి, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

**శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం**

**అనకాపల్లి** : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడిమిశెట్టి త్రిమూర్తులు రెడ్డి అన్నారు. జెవివి ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలనుప్రారంభించారు. గత 35 సంవత్సరాల నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పండగ వాతావరణాన్ని మైమరపించి జరిగిన ఈ కార్యక్రమంలో 25 మండలాల నుండి వచ్చిన మండల స్థాయి విజేతలు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విభాగాల్లో పోటీలో పాల్గొన్నారు.

**విజేతలు వీరే..**

ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా విజేతలుగా అచ్యుతాపురం మండలం ఎంజే.పురం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం, అనకాపల్లి మున్సిపల్ టౌన్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో అచ్యుతాపురం శ్రీభవాని విద్యానికేతన్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, వి.మాడుగుల సెయింట్ ఆన్స్ విద్యార్థులు ద్వితీయ స్థానం, పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులను జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంఎస్‌వివిఎస్ వర్మ, నాగచంద్ర, సంస్థ ప్రతినిధులు పిళ్ళా రవిశంకర్, కొణతాల జగన్మోహన్, మల్లారెడ్డి శంకర్ ప్రసాద్, కె రామ్మోహన్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు. జెడ్పిటిసి కో-ఆప్షన్ సభ్యుడు జోసెఫ్ జిల్లా నలుమూలల నుండి వచ్చి పాల్గొన్న విద్యార్థులకు తల్లిదండ్రులకు భోజన ఏర్పాట్లు చేశారు.

## అగ్నిప్రమాద బాధితులకు బాసట

బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సురేష్ యాదవ్

ప్రజాశక్తి -ములగాడ : అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించి శాంతి గిరి కాలనీ గ్రామకమిటీ బాసటగా నిలిచింది. ఈనెల 15న శాంతిగిరి కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో పైలా వరలక్ష్మి, గురి సత్యవతిలకు చెందిన రెండు తాటాకిళ్ల దగ్ధమై, బాధితులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత కుటుంబాలకు గ్రామ కమిటీ గౌరవాధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్, అధ్యక్షులు సూరిశెట్టి రవి ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ విరాళాలను సేకరించి,రూ.42,500 చొప్పున ఒక్కో కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో ఎవరికి, ఎటువంటి ఆపద వచ్చినా గ్రామ కమిటీ వారికి అండగా ఉంటుందని వెల్లడించారు. గ్రామ మాజీ అధ్యక్షులు పొలిమేర శ్రీను, దేవర ఈశ్వరరావు, కోశాధికారి ముత్యాలనాయుడు, కార్యదర్శి రొంగలి ప్రసాద్, గోవింద్, రామారావు, చందు రెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు

## శంకర్ ఫౌండేషన్ విజనరీ ఇన్‌సైట్స్‌కు జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి- వేపగుంట : శంకర్ ఫౌండేషన్ కంటిఆసుపత్రి నెలవారీ వార్తాలేఖ 'విజనరీ ఇన్‌సైట్స్'కు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎడిటర్ కె బంగారురాజు తెలిపారు. 47వ పిఆర్‌ఎస్‌ఐ జాతీయ అవార్డుల్లో ఈ వార్తాలేఖకు ద్వితీయ బహుమతి వరించిందని పిఆర్‌ఎస్‌ఐ చైర్మన్ డాక్టర్ అజిత్ పాఠక్ ఆదివారం ఢిల్లీలో ప్రకటించారన్నారు.దేశవ్యాప్తంగా పలు ప్రధాన ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛందసంస్థలతో పోటీపడి శంకర్ ఫౌండేషన్ మంత్లీ మేగజైన్ జాతీయ స్థాయి గుర్తింపును వరుసగా రెండోఏడాది సొంతం చేసుకుందన్నారు. వినూత్న సంపాదకీయాలు, కంటి వైద్యంపై ప్రత్యేకంగా ఆకర్షణీయమైన కంటెంట్, లేఅవుట్‌తో దృశ్యపరమైన కథనాలతో వార్తాలేఖ ప్రచురణ, సకాలంలో డెలివరీ వంటి అంశాలు ప్రామాణికంగా అవార్డుకు ఎంపిక చేశారు. వచ్చేనెల 13-15తేదీల్లో డెహ్రాడూన్‌లో జరిగే పిఆర్‌ఎస్‌ఐ జాతీయ సదస్సులో అవార్డును ప్రదానం చేస్తారు. విజనరీ ఇన్‌సైట్స్‌కు జాతీయ గుర్తింపు రావడంపై ఎం రాందాస్ నేతృత్వంలోని ట్రస్టీల బోర్డు, మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణ కుమార్, ట్రస్టీలు ఎ ప్రసన్న కుమార్, శ్రీ ఎ విజయ్ కుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ తదితరులు మేగజైన్ ఎడిటర్ కె.బంగారురాజు, సంపాదక బృందానికి అభినందనలు తెలిపారు.

## శిల్పారామం జాతరలో అలరించిన నృత్యాలు

సంప్రదాయ నృత్యాలు చేస్తున్న కళాకారులు

ప్రజాశక్తి -మధురవాడ : స్థానిక శిల్పారామం జాతరలో ఆదివారం వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఇందులో భాగంగా సిద్ధేంద్ర యోగి నృత్యాలయం చిన్నారుల కూచిపూడి, జానపద నృత్యాలను ప్రదర్శించారు. ముందుగా గణ నాయక మహాగణపతి, మూషిక వాహన, వేయి నామాలవాడ, బంగారు హారాలు, ప్రణవాలయ, హరిగిరి నందిని, ఓంకారవాణి, కోతలారే గీతాలకు సుమద, మోహనశ్రీ, తజస్విత, ఆశ్రిత, లలిత, లక్ష్మి, త్రివేణి, సౌమ్య నృత్యప్రదర్శనలతో కట్టిపడేశారు. కార్యక్రమాలను శిల్ప రామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి పర్యవేక్షించారు.

# ప్రమాదంలో భారత రాజ్యాంగం

- రాజ్యాంగ దినోత్సవ సదస్సులో ప్రొఫెసర్ కంచె ఐలయ్య

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఐలయ్య, వేదికపై తులసి చందు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రమాదకర స్థితిలో ఉన్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దళిత బహుజనులపై ఉందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య షెపర్డ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని రామాటాకీస్ రోడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో భీమ్‌సేన వార్ ఆధ్వర్యంలో 'ఈ రాజ్యాంగం లేకుండా భారతదేశం మనుగడ సాగిస్తుందా?' అంశంపై సదస్సులో ఐలయ్య మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పాలకులు రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తెచ్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని పాలించేది నరేంద్రమోడీ, అమిత్ షా కాదని, ఆదానీ, అంబానీలేనని దుయ్యబట్టారు. జర్నలిస్టు తులసి చందు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ద్వారా ఫ్యాక్టరీ భూములు కాజేసే కుట్ర జరుగుతోందన్నారు.ప్రభుత్వ కార్పొరేట్ విధానాలు, మనువాదంపై అనేక వీడియోలు చేస్తున్న కారణంగానే తనపై దాడులు చేస్తున్నారన్నారు. తనను రాజ్యాంగమే రక్షిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిజమే రాజ్యాంగాన్ని కాపాడుతుందని, ఈ రంగంలోకి అంబేద్కర్ వాదులు రావాలని పిలుపునిచ్చారు. మూఢనమ్మకాల వ్యతిరేక వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ .బైరి నరేష్ మాట్లాడుతూ మనుషుల మధ్య అసమానతలు సృష్టించిన మనుధర్మానికి విరుగుడు రాజ్యాంగమేనని, రాజ్యాంగ పరిరక్షణలో అంబేద్కర్ అభిమానులు ప్రచారకులుగా, కార్యకర్తలుగా మారాలన్నారు భీమ్‌సేన వార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో బహుజన కళామండలి వ్యవస్థాపకుడు ఉదయభాస్కర్, బీర రత్నకుమారి, కె.చిన్నారావు, జెవి.ప్రభాకర్ మాట్లాడారు

## ఆర్‌టిసి బస్సులో పొగలు

### బెంబేలెత్తిన ప్రయాణికులు

పొగలొచ్చి ఆగిపోయిన పల్లెవెలుగు ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని పద్మనాభం జంక్షన్‌లో ఆదివారం ఆర్‌టిసి బస్సులో పొగలు రావడంతో సిబ్బంది, ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. విజయనగరం నుంచి సింహాచలం వస్తున్న పల్లె వెలుగు ఆర్‌టిసి బస్సు పద్మనాభం జంక్షన్‌కు వచ్చేసరికి ఇంజిన్‌లోంచి పొగలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. బస్సును పక్కన ఆపిన డ్రైవర్ ఏం జరిగిందోనని పరిశీలించారు.బస్సులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్ల ఓవర్‌లోడ్‌తో బ్రేకులు వేడెక్కి పొగలు వచ్చాయని గుర్తించారు. బస్సులో సిటింగ్ కెపాసిటీ కంటే మూడింతలు మంది ప్రయాణికులు ఎక్కడంతో ఇంజిన్ వేడెక్కి పొగలు వచ్చాయని డ్రైవర్, కండక్టర్ చెప్పారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

# ఎంకె స్కిన్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 72వ వార్డు వుడా కాలనీ వినాయక నగర్‌లో ఎంకె స్కిన్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ కార్పొరేటర్ ఎజె స్టాలిన్, వైసిపి గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని క్లినిక్‌లోని వివిధ చాంబర్లు, విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్ డాక్టర్లు డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ మౌనిక మాట్లాడుతూ, పారిశ్రామికంగా పురోగమిస్తున్న గాజువాక ప్రాంతంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా మరింత మంచి వైద్య సేవలు చేరువచేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రాంతంలో క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కిన్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ సేవలను కూడా గాజువాక ప్రాంతానికి అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో దీన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, తవుడన్న సిఐటియు నాయకులు ఎం.రామారావు, ఎల్ బంగారు నాయుడు బిహెచ్‌పివి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్లినిక్ ప్రారంభోత్సవంలో జగ్గునాయుడు

# బిఎన్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

- ఆరేళ్లుగా నానా అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- ప్రమాదాల్లో ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- చోడవరానికి తగ్గిన జనం రాకపోకలు
- వ్యాపారాలపై తీవ్ర ప్రభావం

బిఎన్ రోడ్డులో ఉన్న పెద్ద పెద్ద గోతుల్లో చేరిన వర్షపు నీరు (ఫైల్‌ఫొటో)

**ప్రజాశక్తి-చోడవరం**

బిఎన్ రోడ్డు శిథిలమై ఆరేళ్లు కావస్తున్నా నేటికీ దాని పునర్నిర్మాణం చేపట్టలేదు. చోడవరం, నర్సీపట్నం, అనకాపల్లి, మాడుగుల, పాడేరు నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉండే ఈ రోడ్డు గత వైసిపి ప్రభుత్వంలోనూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా ప్రజా ప్రతినిధులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.

భీమునిపట్నం -నర్సీపట్నం (బిఎన్) రోడ్డుగా పిలవబడే ఈ రోడ్డు గత ఆరేళ్లగా ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. అంతే కాకుండా ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుంది. మరెంతో మందిని క్షతగాత్రులుగా మిగిల్చింది. ఇప్పటికీ ఆ పరంపర కొనసాగుతూనే ఉంది. అయినా నర్సీపట్నంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఉన్నా, అనకాపల్లి పార్లమెంటుకు బడా పారిశ్రామికవేత్త ప్రాతినిధ్యం వహిస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. గత వైసిపి ప్రభుత్వం చోడవరం నియోజకవర్గ గంధవరం నుండి అర్జాపురం వరకు రోడ్డును పునర్నిర్మించేందుకు 2022లో రూ.113 కోట్లు నిధులు మంజూరు చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా, అప్పటి వరకు బిల్లులు సరిగా చెల్లించకపోవడంతో పనులను మధ్యలో నిలుపుదల చేశారు. ఇంతలోనే సార్వత్రిక ఎన్నికలు రావడంతో నాడు ప్రతిపక్షంగా ఉన్న టిడిపి, జనసేన, బిజెపి బిఎన్ రోడ్డును ప్రసార అస్త్రంగా మార్చుకొని వైసిపి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసి ఓట్లు రాబట్టుకొని గెలిచారు. ప్రభుత్వం మారిన తరువాత రోడ్డు పనులు జరుగుతాయని ప్రజలు ఆశించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర కావస్తున్నా పనులు ఏమాత్రం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**కూలిన బ్రిడ్జిలకు మోక్షం లేదు**

బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట, వడ్డాది వద్ద శారదా నది, తాచేరుపై ఉన్న వంతెనలు రెండు కూలిపోయి నాలుగేళ్లు కావస్తుంది. నాటి నుండి కాజ్‌వేలు మీదుగానే ప్రయాణాలు సాగిస్తున్నారు. అయితే విజయరామరాజుపేట వద్ద కాజ్‌వే పటిష్టంగా కాకుండా మదుములువేసి మట్టి కప్పడంతో ఇప్పటికే వర్షాలకు మూడుసార్లు కొట్టుకుపోయింది. దీనికి సుమారుగా 40 లక్షల రూపాయలు వెచ్చించారు. కాజ్‌వే కొట్టుకుపోయినప్పుడు ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

**చోడవరానికి తగ్గిన రాకపోకలు**

రోడ్డు సరిగా లేకపోవడంతో మాడుగుల, పాడేరు నుండి వచ్చే వాహనదారులు చోడవరం నుండి కాకుండా బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట వద్ద నుండి కశింకోట రోడ్డు ఎఎంఎఎల్ కాలేజీ మీదగా అనకాపల్లికి వెళ్తున్నారు. దీంతో చోడవరానికి ప్రజల రాక తగ్గడంతో వ్యాపారాలు సగానికి పైగా దెబ్బతిన్నాయని వ్యాపారస్తులు వాపోతున్నారు. వెంటనే రోడ్డు పనులు చేపట్టి బ్రిడ్జి నిర్మాణాలు వేగవంతంగా చేయాలని పలువురు కోరుతున్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న రాంకీ తదితరులు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాశక్తి-అనకాపల్లి :** అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ అన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ కసింకోట మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు రూ.3,09,427 సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ 16 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు రాంకీ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

**కశింకోట :** మండలంలోని పరవాడ పాలెం గ్రామానికి చెందిన సూరిశెట్టి సంతోష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.91,572 చెక్కును జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ భీమరశెట్టి రాంకీ శనివారం రాత్రి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, గ్రామ సర్పంచ్ బలిజి ముసిలినాయుడు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్

**ప్రజాశక్తి-అనకాపల్లి :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నవంబర్ 24 నుండి 29వ వరకు ప్రతి గ్రామంలో అన్నదాత సుఖీభవ ప్రభుత్వ పథకాలు అందుతున్న ప్రతి రైతు దగ్గరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది వెళ్లి రైతు సంక్షేమ పథకాలు, ఎరువులు పంటలు తదితర అంశాలపై యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రంగాచారి తెలిపారు. ఈమేరకు ఆదివారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. గ్రామ రెవెన్యూ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి, ప్రకృతి సేద్య వ్యవసాయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఒక బృందంగా ఏర్పడి రైతుల్ని కలిసి రైతులతో ప్రభుత్వం నుంచి వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా లబ్ధి ఎరువులు వాడకాన్ని తగ్గించటం, ఉన్న నీటి వనరులతో ఏఏ పంటలు పండించవచ్చు చర్చించడం జరుగుతుందని చెప్పారు. వచ్చే ఏడాదికి మార్కెట్ ఆధారిత పంటలను పండించడం, పురుగుమందులు వాడకాన్ని తగ్గించడం, రాబోయే రబీ సీజన్కు సంబంధించి ఏఏ పంటలు వేయాలి, వాటి మార్కెట్ విలువలు ఎలా ఉంటాయి అనే అంశాలపై ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా నాగచైతన్య జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** అనకాపల్లి పట్టణం గాంధీనగరం శ్రీసత్యసాయి సేవా సమితిలో అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సురేంద్ర పిలుపు మేరకు అనకాపల్లి అక్కినేని నాగచైతన్య, అఖిల్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్.భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, చీరలు, దుప్పట్లు పళ్ళు, రొట్టెలు, చెప్పులు, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి 82వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పోలరపు త్రినాధ్, అనకాపల్లి బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సంతోష్, నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు సిహెచ్ అవతారం, జగన్నాథ్ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి, టిడిపి 82వ డివిజన్ అధ్యక్షులు దాడి జగన్, అక్కినేని అభిమానులు షేక్ రియాజ్, మువ్వల రాజు, రమణ, శీను, కృష్ణ, సయ్యద్. షాజహాన్ ఉమా, కిరణ్, ప్రసాద్, మధు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న అక్కినేని ఫ్యాన్స్

ఎన్‌సిసి దినోత్సవంలో పాల్గొన్న కళాశాల పాలకవర్గం, కేడెట్లు

## ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం

**ప్రజాశక్తి-అనకాపల్లి :** స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఆదివారం 77వ ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు కేక్ కట్ చేసి కేడెట్స్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎన్‌సిసి ఆర్మీ కేడెట్స్ ద్వారా రైల్వేస్టేషన్ లోను, బస్సు కాంప్లెక్స్‌లో ఉన్న శరణార్థులకు దుప్పట్లు, ఎన్‌టిఆర్ వంద పడకల ఆసుపత్రి తల్లి పిల్లల వార్డ్‌లో దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. కళాశాలలో ఎన్‌సిసి కేడేట్స్ ఆటల పోటీలు నిర్వహించి ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్‌సిసి ఆర్మీ కేడేట్స్ ఆరుగురు అగ్నివీర్‌లో సెలెక్ట్ కావటం అభినందించ తగ్గ విషయమని చెప్పారు. అగ్నివీర్‌కు సెలెక్ట్ అయిన కేడేట్స్‌ను కళాశాల అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరెస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పెంటకోట అనురాధ అభినందించారు.

## పిత్రు కార్యాల భవనం ప్రారంభం

**ప్రజాశక్తి-అనకాపల్లి :** అనకాపల్లి పట్టణం శారద నది ఘాట్ వద్ద అనకాపల్లి బ్రాహ్మణ సేవా సంఘం వారిచే నిర్మింపబడిన పిత్రు కార్యాల భవనాన్ని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కార్యరూపం దాల్చడానికి దోహదపడ్డ గంటి రవి, శ్రీకాంత్ ఇతర సోదరులందరికీ అభినందనలు తెలియజేశారు. బ్రాహ్మణ సేవా సంఘానికి మంచి ప్రాధాన్యం ఉన్న ప్రాంతంలో బ్రాహ్మణ కళ్యాణ మండపానికి నిమిత్తం చింతామణి వారు ఇచ్చిన 27 సెంట్లు కేటాయించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్తు సమావేశం

**మెజార్టీ ఎంపిటిసిల విశ్వాసం కోల్పోయిన గోవిందరావు అధ్యక్షతన సమావేశానికి దూరం : జనసేన**

**ప్రజాశక్తి-యలమంచిలి :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కెవిఎస్.కొండలరావు సభ్యులకు శనివారం నోటీసులు జారీ చేశారు. అయతే గత మూడు నాలుగు నెలలుగా మండల పరిషత్తులో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్డీఓ సమక్షంలో మెజార్టీ ఎంపిటిసిలు ఇచ్చిన అవిశ్వాసం తీర్మానం నెగ్గినప్పటికీ దానికి సంబంధించిన ఎటువంటి అధికారిక ఉత్తర్వులు వెలువడక పోవడంతో 24న సమావేశం బోదెపు గోవిందరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ నోటీసులు ఇచ్చారు. అయితే నిబద్ధత గల రాజకీయాలను కొనసాగిస్తానన్న బోదెపు గోవిందరావు ఈ సమావేశానికి హాజరౌతారా లేదా అన్నది చర్చనీయాంశమైంది. ఇదే విషయమై జనసేన మద్దతు ఎంపిటిసిలు ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎంపిపి అవిశ్వాస తీర్మానం గురించి అమరావతిలో కీలక నిర్ణయం జరిగిందని, ఒకటి రెండు రోజుల్లో కొత్త ఎంపిపి ఎన్నిక ప్రక్రియ ఉత్తర్వులు వెలువడతాయని తెలిపారు. సోమవారం జరిగే మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి జనసేన మద్దతు ప్రకటించిన ఎంపిటీసీలు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నట్లు అసమ్మతి వర్గానికి నాయకత్వం వహిస్తున్న రాజాన శేషు ప్రజాశక్తికి తెలిపారు. మెజార్టీ సభ్యుల కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కొండకర్ల ఆవకు తరలివచ్చిన పర్యాటకులు

**ప్రజాశక్తి-అచ్యుతాపురం :** మండలంలోని కొండకర్ల ఆవలో విహరించడానికి ఆదివారం వందలాదిమంది పర్యాటకులు తరలివచ్చారు. ఆవ సమీపానికి ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు బస్సులపై వచ్చారు. వచ్చిన పర్యాటకులు అందరూ బోట్లపై ఆవలో విహరించి ప్రకృతి అందాలను వీక్షించారు. నీటిపై తెలియాడే కలువ పువ్వులు తామర ఆకులు, చేపలు, పక్షులు వంటి వాటిని చూసి ఆనందంగా గడిపారు. ఎక్కువమంది పర్యాటకులు తాకిడితో బోట్ల యజమానులకు అధిక ఆదాయం సమకూరింది. ఒక మనిషి విహరించడానికి వంద రూపాయలు చొప్పున బోటు యజమానులు తీసుకున్నారు.

ఆవలో బోట్లు ఎక్కుతున్న పర్యాటకులు

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-చోడవరం : మాదకద్రవ్యాలు వాడకం వలన మనిషి జీవితం అధోగతి పాలవుతుందని, దానికి యువత దూరంగా ఉండాలని చోడవరం సిఐ అప్పలరాజు అన్నారు. స్థానిక వివేకానంద డిగ్రీ కాలేజీలో ఆదివారం ఎన్‌సిసి విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడకం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బాధితులైన వారు క్రిమినల్స్‌గా మారుతారని, సమాజానికి కీడు చేకూర్చిన వారవుతారని పేరొన్నారు. విద్యార్థి దశలో మంచి ఆలోచనలతో కెరీర్‌ను ముందు సాగినట్లయితే జీవితంలో ఎటువంటి ఇబ్బందులకు లోను కాకుండా సుఖ సంతోషాలతో జీవితం సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, కాలేజీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## అసంపూర్తి హెల్త్ సెంటర్లకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-కోటవురట్ల : అసంపూర్తిగా నిలిచిపోయిన హెల్త్ సెంటర్‌లకు నిధులు మంజూరైనట్లు మండల పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరు ఎంఎఎస్ఎస్ వర్మ తెలిపారు. మండల వ్యాప్తంగా 17 హెల్త్ సెంటర్‌లు గతంలో మంజూరు కాగా దాదాపు 11 పూర్తయ్యాయని, అసంపూర్తిగా ఉన్న 6 హెల్త్ సెంటర్లకు రూ.88.3 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. చిన్న బొడ్డేపల్లి, బోడపాలెం, రాజుపేట, సుంకపూరు, చౌడువాడ, లింగాపురం, గ్రామాలలో పనులు మొదలు పెడతామని తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ మెడికల్ ఫండ్ ద్వారా వీటిని నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## ఎసి జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణం వెల్లువీధి శ్రీరామ దేవ వ్యాయామ సంఘం నూతన ఎసి భవన జిమ్‌ను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదివారం ప్రారంభించారు. శ్రీరామ వ్యాయామ సంఘం గతంలో రామకృష్ణ చేతుల మీద జిమ్‌ను ప్రారంభించగా, ఇప్పుడు నూతన ఏసీ భవన్ ప్రారంభోత్సవం రామకృష్ణ చేతుల మీదగా జరుగుతున్నందుకు సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## పంట కాలువ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : పంట కాలువలను అభివృద్ధి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు అన్నారు. మండలంలోని తిమిరం, కలిగొట్ల, బోయల కింతాడ బ్రాంచ్ ఛానల్ పంట కాలువ అభివృద్ధి పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ మరమ్మతులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. పూడికతీత, శిథిలావస్థకు చేరుకున్న మధుములు మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, డి.డి.నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపోటు సిమ్మి నాయుడు, కోమరా బాబురావు, రాయపు రెడ్డి ఈశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, చింత సాంబమూర్తి పాల్గొన్నారు.

## మజ్జి, బొడ్డేడలను కలిసిన రవికుమార్

ప్రజాశక్తి-సబ్బవరం : వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన గండి రవికుమార్ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావును విజయనగరం జిల్లా పరిషత్తు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌ని మునగపాకలోని ఆయన క్యాంపు కార్యాలయంలోనూ కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సన్మానం చేశారు.

వైసిపి నేత బొడ్డేడ ప్రసాద్‌ను గండి రవికుమార్

# నిరుపయోగంగా గృహాలు

### అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన వైనం

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి మండలం, లైన్ కొత్తూరు గ్రామం శివారు ఎన్‌హెచ్-16కు పోలవరం కాలువ మధ్యన కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 50:50 ఆర్థిక భాగస్వామ్యంతో నిర్మించిన 60 గృహాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. 2019లో లబ్ధిదారులకు ప్రభుత్వం ఈ గృహాలను అందించినా మంచినీరు, విద్యుత్ లైన్ సదుపాయం వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. దీంతో గృహాలు పొందిన లబ్ధిదారులు ఆ ఇళ్లలో నివాసానికి వెళ్లలేదు. ఆరేళ్లగా ఎవరు నివాసం ఉండకుండా నిరుపయోగంగా ఉండటంతో గృహాల తలుపులు, కిటికీలు చెదలు పట్టేశాయి. రోడ్లుపైనా పిచ్చిపిచ్చిగా చెట్లు పెరిగి కనీసం లోపలికి వెళ్లడానికి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఊరికి దూరంగా ఉండటం వల్ల, ఎవరూ ఈ గృహాల్లో ఉండకపోవడం వల్ల ఆ కాలనీ ప్రస్తుతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది.

తమకు విద్యుత్తు లైన్ వేసి, ప్రతి ఇంటికి కరెంటు మీటర్ మంజూరు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యాలు లేని ఆ గృహాల్లో ఉండలేక, తమకు ఎటువంటి

ఏపుగా తుప్పలు పెరిగిన నివాస గృహాల ప్రాంగణాలు

నివాసాలు లేక, అద్దె ఇళ్లలో ఉంటున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ గృహాలకు విద్యుత్తు ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పిస్తే తాము ఆ ఇళ్లలోకి వెళ్లిపోతామని చెబుతున్నారు. ప్రభుత్వం తమకు ఇల్లు ఇచ్చిందన్న ఆనందం ఏ మాత్రం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై అనకాపల్లి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావును ప్రజాశక్తి వివరణ కోరగా, ఎప్పుడో 2019లోనే లబ్ధిదారులకు ఇచ్చేశామని, ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటో తమకు తెలియదు సమాధానం ఇచ్చారు.

# పూడిమడక తీరంలో కారుచౌకగా చేపలు

### ఆవేదన వ్యక్తం చేసిన మత్స్యకారులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని పూడిమడక తీరంలో మత్స్యకారులు వేటాడి తెచ్చిన చేపలు ఆదివారం కారు చౌకగా అమ్ముడయ్యాయి. ఉదయం 11 గంటల సమయంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు బోట్లపై వంజరాలు, కుదుళ్ళు వంటి చేపలను తెచ్చారు. వేటాడిన చేపలు బాక్స్‌లో పెట్టి తీరంలో దించి అమ్మకానికి బేరం పెట్టారు. వంజరం ఒక్కంటికి రూ.150 చొప్పున అమ్మకానికి పెట్టగా కొనుగోలుదారులు రూ.60కు కొనడానికి ప్రారంభించారు. అలాగే కుదుళ్ళు అనే చేపలు చాలా చవకగా కొన్నారు. మత్స్యకారులు ఆశించిన ధర రాలేదని వాపోయారు. అతి తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాణాలకు తెగించి కష్టపడి వేటాడి తెచ్చిన చేపలకు సరైన గిట్టుబాటు ధర రావటం లేదని మత్స్యకారులు వాపోయారు. కొనుగోలుదారులు సిండికేట్ కావడంతో చేపలు కొనేవారు కరువయ్యారు.

పోగులు వేసి అమ్ముతున్న చేపలు

## చిన్న పిల్లల వైద్య శిబిరానికి స్పందన

దేవరాపల్లి : మండలంలోని ఎం అలమండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా చిన్నపిల్లల వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శ్రీనారి చిన్నపిల్లల ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు వంటకు రాహుల్ 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. పిల్లల టీకాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, టిడిపి మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రాహుల్

# ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు



సబ్బవరంలో పూజలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విలేకర్ల యంత్రాంగం : శ్రీసత్యసాయి శతజయంతి వేడుకలు సబ్బవరం మండల కేంద్రంలోని సాయి నగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు దేందేటి జోగలింగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సత్యసాయి వ్రత ప్రచారకులు బగ్గాం రామారావుచే సత్యసాయి వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో పంచకర్ల వెంకటేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త చొక్కాకుల వెంకటరావు పాల్గొన్నారు. అనకాపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డిఆర్‌ఓ సత్యనారాయణరావు, ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు పాల్గొన్నారు. అనకాపల్లి పాత్రుడు కాలనీలో మొక్కలు నాటారు. అన్న సమారాధనతో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గవరపాలెం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. అచ్యుతాపురం మండలం మడుతూరు శివాలయంలో కేక్ కట్ చేసి వృద్ధులకి దుప్పట్లు, రగ్గులు, బియ్యం జాతీయ అవార్డు గ్రహీత పిఎస్ పట్నాయక్ పంపిణీ చేశారు. హరిపాలెం గ్రామంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. యలమంచిలి పట్టణం కొక్కిరపల్లి ప్రేమసమాజం ఆవరణలో బాబా చిత్రపటానికి తహశీల్దార్ కె.వరహాలురావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఎంపీడీఓ కొండలరావు, కౌన్సిలర్ రామకృష్ణ నివాళులర్పించారు. ప్రేమ సమాజంలోని వృద్ధులకు, చిన్నారులకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఎస్.రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ జె రమేష్ బాబు సాయిబాబా జయంతి వేడుకలు జరిగాయి. బాబా చిత్రపటానికి నివాళులర్పించారు. కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో బాబా చిత్ర పటానికి ఎంపిపి కలగా లక్ష్మీ గున్నమనాయుడు, అధికారులు పూలమాలలతో నివాళు లు అర్పించారు. కె.కోటపాడు మండలం కింతాడ పంచాయతీ కూండ్రపువానిపాలెంలో శ్రీరామ సత్యసాయి మందిరంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు, వికలాంగులకు ఉపకరణాలు, గర్భిణులకు పోషకాహారం అందజేశారు. రావికమతం మండల పరిషత్ కార్యాలయంలో సత్యసాయి చిత్రపటానికి తహసిల్దారు అంబేద్కర్, డిప్యూటీ ఎంపీడీవో సీతారామస్వామి నివాళులు అర్పించారు. నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ నివాళి అర్పించారు. గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ

అనకాపల్లి కలెక్టరేట్‌లో సత్యసాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీనివాసరావు నివాళి అర్పించారు. మాడుగులలోని మోదమాంబ కాలనీలో సత్యసాయి బాబా చిత్ర పటానికి ఎంపీడీవో కొంకిఅప్పారావు, తహశీల్దారు రమాదేవి నివాళి అర్పించారు. నక్కపల్లిలో సత్య సాయి శ్రీ సత్య సాయి భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

విశాఖపట్నం జిల్లా సుజాతనగర్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సత్యసాయి శతజయంతిలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు, అనాథ ఆశ్రమ విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. వేలాది మంది భక్తులకు అన్నసమారాధన, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనందపురం మండలం గొట్టిపల్లి సత్యసాయిబాబా ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో జయంతి వేడుకల్లో ఆలయం ట్రస్టీ రాఠీ, రజిని దంపతులు, నాగశ్రీ, రాజేశ్వరి పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ చేపట్టారు. తగరపువలస దరి చిట్టివలస సత్యసాయి ఆలయ ప్రాంగణములో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అన్నసమారాధన నిర్వహించారు. రాంప్రసాద్ ఆడిటోరియంలో చిట్టివలస బాలవికాస్ చిన్నారులు భక్త ప్రహ్లదనాటికను ప్రదర్శించారు.

# కూరగాయల ధరలకు రెక్కలు

## -సామాన్య, మధ్యతరగతి ప్రజలు గగ్గోలు
## - వెలవెలబోతున్న మార్కెట్

వెల వెల బోతున్న మార్కెట్

ప్రజాశక్తి -నక్కపల్లి:కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు ..అన్నట్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. కూరగాయల ధరలు అమాంతంగా పెరిగి పోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనే స్థితి లేక గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్ లో అన్ని కూరగాయల ధరలు పైపైకి చేరాయి. సామాన్యుడికి అందుబాటులోకి లేకుండా కూరగాయల ధరలు ఘాటెక్కాయి. అక్టోబర్ నెలలో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా కూరగాయల పంటలు దెబ్బ తినడంతో కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయి.

దీంతో కిలో 30 నుండి 40 రూపాయల మేర ధర అమాంతం పెరిగింది. తుఫానుకు ముందు కిలో రూ 50,60 రూపాయలకు లభించే క్యారెట్, బీట్రూట్ ఇప్పుడు కిలో రూ. 80లు ధర పలుకుతుంది. వంకాయలు ఎన్నడూ లేని విధంగా కిలో రూ. 80 లు, చిక్కుడు కిలో రూ. 120 లు, బెండ కిలో రూ. 80, దొండ కిలో రూ. 60, బీర కిలో రూ. 80 లు, క్యాబేజీ కిలో రూ. 40, టమోటా కిలో రూ. 40, చేమ దుంపలు కిలో రూ. 40 బంగాళాదుంపలు కిలో రూ 30, ఉల్లి రూ. 20, అల్లం కిలో రూ. 100, మిర్చి కిలో రూ. 60 చొప్పున మార్కెట్లో విక్రయిస్తున్నారు. గతంలో రూ. 10, 20లకు లభించే ఆ న బ కా య ఁ ప్రస్తుతం 40 రూపాయలకు ధర పలుకుతుంది. ఉల్లి, బంగాళ దుంపలు తప్ప మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో కొనుగోలు చేసుకునేందుకు వినియోగదారులు ముందుకు రావడం లేదు. మార్కెట్లో ఏ కూరగాయ కొనాలన్నా కిలో రూ.70 లు పై మాటే. ధరలు పైపైకి చేరడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనేందుకు భయపడుతున్నారు. కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తప్పని పరిస్థితుల్లో అర, పావు కేజీ చొప్పున కొనుగోలు చేస్తున్నారు ధరలు మండిపోవడంతో చాలీచాలనట్లుగా కూరగాయలు కొనుగోలు చేస్తున్నప్పటికీ ఐదారొందల రూపాయలు పై మాటే ఖర్చు అవుతుందని, అయినప్పటికీ సరిపోలేదని వినియోగదారులు వాపోతున్నారు. కూరగాయల ధరలు భగ్గు మనడంతో వారపు సంతల్లో కూడా వినియోగదారుల తాకిడి పెద్దగా లేకపోవడంతో వెలవెలబోతున్నాయి. ప్రతి శుక్రవారం మండల కేంద్రంలో జరిగే వారపు సంత జనం రద్దీతో కనిపించేది. కానీ ఇప్పుడు ఖాళీగా దర్శనమిస్తుంది. పెద్దగా వ్యాపారాలు సాగక వ్యాపారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

# జాబ్ మేళాలను వినియోగించుకోవాలి

## -ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి-చీడికాడ: జాబ్ మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు. మండల కేంద్రమైన చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, ఉద్యోగం చేస్తే కుటుంబాన్ని పోషించుకోవచ్చునన్నారు. అందుకే నియోజకవర్గం 4 మండలాల్లో ఈ జాబ్ మేళాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిరుద్యోగ సమస్య ఉండకూడదనేఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహించడ జరిగిందన్నారు.దీంతో అర్హులైన నిరుద్యోగులు అందరికీ వివిధ కంపెనీలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పోతల చిన్నంనాయుడు, పంచాద దాలినాయుడు, సర్పంచ్ గాలి సోమలమ్మ బాబు, ఉప సర్పంచ్ రొంగలి రామునాయుడు, టిడిపి నాయకులు గవిరెడ్డి జగన్నాథం, శ్రీనివాసరావు, కృష్ణ పాల్గొన్నారు

ఈ జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమంది నిరుద్యోగులు విలేకరులతో మాట్లాడుతూ, ఫార్మా సిటీ కంపెనీల్లో ఉద్యోగాలకు మాత్రమే ఈ జాబ్ మేళాలను నిర్వహించారని తెలిపారు. ఇప్పటికే ఫార్మాసిటీ కంపెనీలలో పనిచేసే ఎంతోమంది ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయన్నారు. ఉదయం 9 గంటలకి ప్రారంభిస్తామన్న జాబ్ మేళా 11:30 లకు నిర్వహించారన్నారు.

# బల్క్ డ్రగ్‌కు భూములివ్వం

## -రైతులు, మత్స్యకారుల నిరసన

నిరసన తెలుపుతున్న రైతులు, మత్స్యకారులు

ప్రజాశక్తి- నక్కపల్లి:బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని రైతులు, మత్స్యకారులు స్పష్టం చేశారు. మండలంలో పెద తీనార్ల పంచాయతీ దొండవాక గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు చేపడుతున్న భూసేకరణ వ్యతిరేకిస్తూ ఆదివారం రైతులు, మత్స్యకారులు నిరసన తెలిపారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు, రైతులతో కలిసి అప్పలరాజు మాట్లాడారు. రైతులు, మత్స్యకారులు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు బలవంతంగా భూసేకరణ చేపట్టేందుకు ప్రయత్నిస్తుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి భూసేకరణ చేపడితే, అధికారులు న్యాయస్థానానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. భూ యజమానులు అనుమతి లేకుండా భూసేకరణ ఎలా చేపడతారని ప్రశ్నించారు. బల్క్ డ్రగ్ ఏర్పాటుకు భూసేకరణ నిలుపుదల చేయాలని, ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్ ఏర్పాటు విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.జాన్,కె.కాశీరావు, జె.రమణ, ఎం.దేముడు, ఎం.మధు, కె.ముసిలి, కె.నారాయణ, ఎం.అమ్మోరు, కె.దుర్గాలు, కె.దేవి పాల్గొన్నారు.

### 71వ రోజుకు రిలే దీక్షలు

**నక్కపల్లి:**తమ జీవనోపాధి, ఉనికిని దెబ్బతీసే బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు ఆదివారం నాటికి 71వ రోజుకు చేరింది. బల్క్ డ్రగ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దని మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కూడా తామంతా బల్క్ డ్రగ్ పార్క్ ను వ్యతిరేకిస్తున్నట్లు అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. తమ వ్యతిరేకతను ,మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు తలపెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చేపల వేటే తమ ప్రధాన వృత్తి అని, తరతరాల నుండి సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేసి తమ జీవితాలను భగ్గిపాలు చేయొద్దన్నారు. ఆటంకాలు, కష్టాలు ఎదురైన ప్పటికీ వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపిటిసి సభ్యులు పి.సత్తయ్య, మత్స్యకార నాయకులు పి.కోదండరావు, ఎం.మహేష్ బాబు,జి.సోమేశ్వరరావు, వై.నాగేష్, కాశీరావు, అప్పలరాజు, చిట్టమ్మ, నూకమ్మ, వి.అప్పలరాజు, కారే వెంకటేష్, బి.చిన్నతల్లి, పి.సత్తయ్య, ఎం.కాశి, నూకరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్, కార్యదర్శి

## జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- రావికమతం:ఉపాధి హామీకి సంబం ధించి జాబ్ కార్డులకు దరఖాస్తు అందజేయాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి కె.రాజుబాబు తెలిపారు. సర్పంచ్ దాసరి సూర్యకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉపాధి హామీ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రాజుబాబు మాట్లాడుతూ, 2025-26 ఏడాదికి సంబంధించి వంద రోజుల పని కల్పించాలంటే దానికి తగ్గ పనులను ముందుగా గుర్తించాలన్నారు. ఉపాధి శ్రామికులందరూ ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఉపాధి హామీలో అక్రమాలు, అవినీతి జరగకుండా ఉండేందుకుగాను ఈకేవైసీ ఫోటో క్యాప్చరును ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి వరహాలు, గ్రామ పెద్దలు, ప్రజలు, పలువురు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న అమర్‌నాథ్

## గాంధీకి అమర్‌నాథ్ నివాళి

ప్రజాశక్తి-రావికమతం:మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన కోట గాంధీ చిత్ర పటానికి మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ నివాళి అర్పించారు. మాజీ రావికమతం మండల పరిషత్ అధ్యక్షులు కోటా వెంకట రమణమ్మ భర్త కోట గాంధీ. ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ రావికమతం మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు, బుచ్చయ్యపేట మండల జడ్పిటిసి దొండా రాంబాబు పాల్గొన్నారు.

**రావికమతం:** మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన కోట గాంధీ కుటుంబ సభ్యులను ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎంపీపీ, కొత్తకోట సర్పంచ, ఉప సర్పంచ్ పందల దేవ, గుమ్మడి దేవ, ఆదిమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా క్రీస్తురాజు మహోత్సవం

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట గ్రామంలోని ఆర్‌సిఎం చర్చిలో ఆదివారం ఫాదర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీస్తురాజు మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

ప్రార్థనలు చేస్తున్న ఫాదర్

ప్రతీ ఏడాది నవంబర్ మాసంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఆదివారం ప్రార్థనలు జరిగాయి. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట, రోలుగుంట, కొవ్వూరు విశ్వాసులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చింతపల్లి : చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు-2)లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జెడ్పీటీసీ కేటాయించిన నిధులతో తాగునీటి బోరు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిటిసి చిందాడ జయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వలీతో కలిసి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ సత్య షాపింగ్ మాల్ ప్రారంభం

## - హాజరైన స్పీకర్ అయ్యన్న, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్

షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న అయ్యన్న

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అనుపమ

**ప్రజాశక్తి -నర్సీపట్నం:**పట్టణంలో శ్రీ సత్య షాపింగ్ మాల్‌ను ఆదివారం శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అట్టహాసంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం విశాఖ అయితే తర్వాతి స్థానం నర్సీపట్నం డివిజన్ కు దక్కుతుందనిశాసనసభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టాన్ని నమ్మకాన్ని ముందుకు సాగుతున్న శ్రీ సత్య షాపింగ్ మాల్ యాజమాన్యంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.డివిజన్ లో ఏజెన్సీకి ముఖ ద్వారమే కాకుండా పర్యాటక ప్రాంతాలకు నిలయంగా మారిందన్నారు.పారిశ్రామిక హబ్, వివిధ పరిశ్రమల తో పాటు పార్కులు, మాకవరపాలెం నక్కపల్లి ప్రాంతాలలో ఇప్పటికే వివిధ పరిశ్రమలు ఏర్పడితే నర్సీపట్నం ప్రాంతం వ్యాపార, వాణిజ్య రంగంలో కూడా అభివృద్ధి సాధిస్తుందని సందర్భంలో ఆకాంక్షించారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ విశాఖ నుంచి నర్సీపట్నం వస్తుంటే ఆహ్లాదకరమైన వాతావరణం స్వాగతం పలికిందన్నారు. ఈ ప్రాంతం ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరణ మరువ లేనిదన్నారు. శ్రీ సత్య షాపింగ్ మాల్ లో ఏర్పాటు చేసిన కలెక్షన్స్ చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని ఈ సందర్భంగా కొనియాడారు. షాపింగ్ మాల్‌లో ప్రత్యేక ఆకర్షణగా 49 రూపాయలకు మహిళలకు చీర అమ్మకానికి ఉంచారు, దీంతో మహిళలు బారులు తీరారు.

మారథాన్‌లో పాల్గొన్న పౌరులు

## ఉత్సాహంగా ఎస్‌బిఐ గ్రీన్ మారథాన్

**ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ:** ఎస్‌బిఐ గ్రీన్ మారథాన్ సీజన్ 6 ఆదివారం ఉదయం విశాఖపట్నంలో ఉత్సాహంగా సాగింది. రామకృష్ణ బీచ్‌లో నిర్వహించిన ఈ 'రన్ ఫర్ గ్రీనర్ ఇండియా' మారథాన్ లక్ష్యానికి నీలిరంగు సముద్ర తీరం, సుసంపన్నమైన ప్రకృతితో కూడిన విశాఖపట్నం అర్థవంతమైన వేదికగా నిలిచింది. మారథాన్‌ను ఎస్‌బిఐ ఉపప్రధాన మేనేజర్ రాహుల్ సంకృత్యా, ప్రజాసంబంధాధికారి కె.ఉమామహేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎఐఎంఎస్ సర్టిఫైడ్ మారథాన్ 5కే, 10కే, 21కే విభాగాల్లో జరిగింది. రక్షణ బలగాలు, ప్రొఫెషనల్ అథ్లెట్లు, రన్నింగ్ గ్రూపులు, తొలిసారి పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 3,900 మందికిపైగా పౌరులు, భారత నౌకాదళం/రక్షణ బలగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణ స్థలం పరిశీలన

**ప్రజాశక్తి-చింతపల్లి :** చింతపల్లి మండలం, కుడుముల గ్రామంలో పదేళ్ల క్రితం ప్రారంభమైన పునాదుల దశలోనే ఆగిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణ స్థలాన్ని ఐసిడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీదేవి ఆదివారం పరిశీలించారు. ఈ భవన నిర్మాణం ఆగిపోవడంపై ఇటీవల గ్రామస్తులు పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ఆమె గ్రామాన్ని సందర్శించి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి ఏ నిధులు వినియోగించబడ్డాయో, పనులు ఎందుకు ఆగిపోయాయో తెలియరాలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**ప్రజాశక్తి-గొలుగొండ:**సత్యసాయిబాబా శతవర్ష జయంతి వేడుకలు సందర్భంగా మండలంలోని ఏఎల్. పురం గ్రామంలో సమితి సభ్యుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

వస్త్రాలు పంపిణీ చేస్తున్న

చెక్కు అందజేస్తున్న నాగబాబు

## రూ.5 లక్షల చెక్కు పంపిణీ

**ప్రజాశక్తి-గొలుగొండ:** ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మీతి చెందిన గొలుగొండ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు పాసంబిల్లి చిరంజీవి భార్య దుర్గాభవానీకి ఆదివారం మంగళగిరిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ. 5లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, మరిసా స్వామినాయుడు పాల్గొన్నారు.

# హోరాహోరీగా రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

**ప్రజాశక్తి-నక్కపల్లి:**నక్కపల్లి హాకీ క్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే బాల బాలికల అండర్ - 19 రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలు రెండవ రోజు ఆదివారం హాకీ క్రీడా మైదానంలో ఎంతో ఉత్సాహంగా జరిగాయి.

**బాలికల విభాగం లో...**

చిత్తూరు -కృష్ణా జిల్లాల జట్లు పోటీ పడగా 8-0 తో చిత్తూరు విజయం సాధించింది. గుంటూరుపై 3-0 తో కడప విజయం సాధించింది. నెల్లూరు -కర్నూలు జట్లు, తూర్పు గోదావరి -శ్రీకాకుళం జట్లు పోటీ పడగా డ్రాగా ముగిశాయి. కృష్ణాపై 0-5 తో అనంతపురం, విజయనగరంపై 6-0 తో ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళంపై 8-0 తో విశాఖపట్నం, కర్నూలుపై 4-0తో కడప, చిత్తూరుపై 3-0 తో అనంతపురం, నెల్లూరుపై 2-0తో గుంటూరు, కర్నూలుపై 1-0 తో గుంటూరు జట్లు విజయం సాధించాచాయి. క్వాటర్స్ కు ఎంపికైన తూర్పు గోదావరి - పశ్చిమ గోదావరి జిల్లాల జట్లు తలపడగా 13-0 తో పశ్చిమ గోదావరి విజయం సాధించి సెమిస్ కు చేరింది. క్వాటర్స్ కు ఎంపికైన కడప-చిత్తూరు జిల్లాలో పోటీ పడగా 3-0 తో చిత్తూరు విజయం సాధించి సెమిస్‌కు చేరింది. అలాగే విశాఖపట్నం, అనంతపురం జట్లు సెమిస్ కు చేరాయి. తూర్పు గోదావరి-చిత్తూరు జిల్లాల జట్లు పోటీ పడగా 4-0 తూర్పు గోదావరి విజయం సాధించి ఫైనల్స్ కు చేరింది.

**బాలురు విభాగం లో...**

కర్నూల్ -శ్రీకాకుళం జట్లు పోటీ పడగా 0-1 తో శ్రీకాకుళం విజయం సాధించింది. పశ్చిమ గోదావరిపై 7-0 తో ప్రకాశం గెలుపొందింది. చిత్తూరు -కడప జిల్లాల జట్లు పోటీ పడగా 1-1 తో డ్రాగా ముగిసింది. విజయనగరంపై 9-0 తో అనంతపురం, కర్నూలుపై 10-0 తో తూర్పుగోదావరి గెలుపొందాయి. విశాఖపట్నం-నెల్లూరు జట్లు పోటీ పడగా 0-0 తో డ్రాగా ముగిసింది. ప్రకాశంపై 0-2తో చిత్తూరు విజయం సాధించింది. క్వాటర్స్ కు ఎంపికైన పశ్చిమ గోదావరి -కడప జిల్లాల జట్లు పోటీ పడగా 0-5 తో కడప విజయం సాధించి సెమీ ఫైనల్ కి చేరింది. గుంటూరుపై 8-0 తో నెల్లూరు, అనంతపురంపై 2-1 తో విశాఖపట్నం విజయం సాధించి సెమిస్ కు ఎంపికయ్యాయి.క్వాటర్స్‌లో తూర్పు గోదావరి - చిత్తూరు తలపడగా 1-0 తో తూర్పు గోదావరి విజయం సాధించి సెమిస్ కు చేరింది.

# లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** కార్మికుల హక్కులను కాలరాసే, కార్మికుల పాలిట ఉరితాళ్లుగా భావించే లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్మికులు దేశ వ్యాపితంగా సమ్మెలు చేస్తున్నా, కార్మిక సంఘాలతో ఎలాంటి చర్చలు లేకుండానే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంట్లో ఏకపక్షంగా ప్రకటించి, అమలుకు పూనుకోవడం దారుణమన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలతో కార్మికులు తమ రక్షణ కోసం సాధించుకున్న 29 పాత చట్టాలకు కేంద్రం ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తిలోదకాలు ఇస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు, పని గంటలు, సామాజిక భద్రత వంటి హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారని, బడా కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగాను, కార్మికుల హక్కులకు తీవ్ర నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని కార్మికులకు సిపిఎం విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఎం నేత కోటేశ్వరరావు

## స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులకు సత్కారం

**ప్రజాశక్తి-చోడవరం :** చోడవరం ప్రాంతం నుండి స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులను లైన్స్ క్లబ్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలియజేసి, అనకాపల్లి రైల్వే స్టేషన్ వరకు సాగనంపారు. ఈ సందర్భంగా న్యాయవాది కాండ్రేగులు డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల సమయంలో శాసనసభలో సభ్యులు ఏ విధంగా నడుచుకుంటారో, విధివిధానాలు పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు అమరావతి అసెంబ్లీలో మాక్ అసెంబ్లీ నిర్వస్తున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి 175 నియోజకవర్గాలలో గ్రామస్థాయి నుండి పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు చెప్పారు. సోమవారం జరిగే మాక్ అసెంబ్లీలో కార్యక్రమానికి చోడవరం లైన్స్ క్లబ్ సహాయ సహకారాలతో విద్యార్థులు వెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చోడవరం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సాంబశివరావు, నరసయ్యపేట సర్పంచ్ నాగబాబు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గణపతి నాయుడు, వేపాడ సత్యనారాయణ, గనిరెడ్డి, విద్యార్థులు కే.పూజిత, రావాడ నారాయణమూర్తి, కేఎస్ఎస్ మణికంఠ, స్నేహలత, జోస్యన, గీతిక ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు

## కాలుష్యకారక పరిశ్రమలు పెట్టొద్దు

**ప్రజాశక్తి-పరవాడ :** ప్రజలకు హాని చేసే కాలుష్య కారక పరిశ్రమలు పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గం సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దని ఏక కంఠంతో ప్రజలు చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి పనులు చేపట్టడం దారుణమన్నారు. విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలంలో గంగవరం పోర్టు ఆవరణలో అదానికి చెందిన అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు పూనుకుంటుందని తెలిపారు. వీటిని స్థానిక ప్రజలు తీవ్ర వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నారని, వారి మనోభావాలను అర్థం చేసుకొని ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతున్నారని, పరవాడ ఫార్మా సిటీకి ఆనుకొనివున్న గ్రామాలు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యంలో అల్లాడిపోతున్న తాడి గ్రామాన్ని తరలించాలని కోరారు.